నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,1 సెప్టెంబర్ 2024

సంక్షేమాన్ని దేశానికే పరిచయం చేసిన మహనీయులు ఎన్టీఆర్

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, మేజర్ న్యూస్:స్థానిక రెండవ వార్డు బ్రాడీపేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి మంత్రి రామానాయుడు ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే స్ఫూర్తి అని, అభివృద్ధి,సంక్షేమానికి చిరునామా అని అటువంటి మహానుభావుని విగ్రహం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలను మంత్రి తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడివిధుల్లోనే కాదు, ప్రపంచానికే చాటిచెప్పిన మహా పురుషుడు ఎన్టీఆర్ అని మంత్రి కొనియాడారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు, పథకాలు అమలుచేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జీవి, పేచ్చేటి బాబు, జక్కంపూడి కుమార్, పొట్నూరి శ్రీనివాస్,ధనాని ప్రకాష్,సుబ్బారావు, రమేష్, బత్తుల మేరీ కుమారి, దేవగానుల వరలక్ష్మి , మైగాపుల పద్మజ, కొలుసు అనసూర్య,టిడిపి,బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు గండి పడిన ప్రాంతాల్లో మంత్రి పార్థసారథి పర్యటన

నూజివీడు,మేజర్న్యూస్: భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు.భారీవర్షాలకు పెద్ద చెరువుకు వచ్చిన వరదకారణంగా నీటమునిగిన నూజివీడులోని పలు ప్రాంతాలను మంత్రి కొలుసు పార్థసారథి అధికారులతోకలిసిశనివారంసాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెద్దచెరువుకు గండిపడిన కారణంగా నూజివీడు పట్టణంలోని పలు ప్రాంతాలు నీటమునిగాయని, వెలమపేటలో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను నూజివీడు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర పాఠశాలకు తరలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అదేవిధంగా నూజివీడు నియోజకవర్గం లోని మొగలు చెరువు, నూజివీడు ఊరచెరువు, పోతురెడ్డి పల్లి పెద్దచెరువులకు పలు చోట్ల గండ్లు పడి పలు గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, భారీ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజలకు భోజన,వసతిసదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదుర్కొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని సిద్ధం చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. వర్షం నీరు నిల్వ ఉన్న కారణంగా త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని మంత్రి మునిసిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాలలో వైద్య కేంద్రాలుఏర్పాటుచేయాలని,వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుం డా ఫాగింగ్, మలాథియాన్ స్ప్రేచేయాలనీమంత్రి అధికా రులను ఆదేశించారు.మంత్రి వెంటఎస్పీకె. శివ ప్రతాప్ కిశోర్,ఆర్డీఓ వై.భవానీశంకరి, మునిసిపల్ కమీషనర్, స్థానికప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు నగరంలోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు, మేజర్న్యూస్ : భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు వరద దృష్ట్యా ముందస్తు చర్యగా ఏలూరు అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను శనివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి రెవెన్యూ,ఇరిగేషన్,మున్సిపల్ తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన సాయినగర్, కొమడవోలు, శనివారపుపేట కాజ్ వే , తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వరద ఉధృతిని బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతలోని రిలీఫ్ కేంద్రానికి తరలిం చేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ కాలని కి వెళ్ళే రోడ్డు,తమ్మిలేరు గట్లు పటిష్టత చర్యలు,ఇసుక బస్తాలు సిద్ధం చేసుకునే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఏస్ ఈ ని కలెక్టర్ ఆదేశించారు. శనివారపుపేట కాజ్ వే వద్ద వరద ఉధృతిని బట్టి రాకపోకలను నిలిపివేసి, ట్రాఫిక్ మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు.కలెక్టర్ వెంట ఆర్డీవో ఎన్ఎస్‌కె ఖాజావలి, ఇరిగేషన్ ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,డిఈ వై.అర్జున రావు,నగరపాలక సంస్థ కమీషనరు భాను ప్రతాప్, ఏలూరు తహశీల్దారు శేషగిరి, తదితరులున్నారు.

మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయండి

జిల్లా కలెక్టర్‌ను కోరిన కొత్తపల్లి నాని

నర్సాపురం,మేజర్ న్యూస్: పట్టణంలో పారిశుద్ధ్యంలో పించటం వల్ల, త్రాగునీరు శు భ్రంగా లేకపోవడం వల్ల అనేక మంది జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి వివరించారు. శనివారం భీమవరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలసి పట్టణంలో ఉన్న సమస్యలను వివరించారు. నరసాపురం పట్టణం మీదుగా వెళుతున్న 216 జాతీయ రహదారి పక్కనే ఏర్పాటుచేసిన డ్రైన్ నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. గత నాలుగేళ్లుగా నిర్మాణం చేస్తూనే ఉన్నారని, పట్టణంలోని డ్రైన్ లు అన్ని ఈ ప్రధాన డ్రై న్ లో కలిసేలాగా చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీరు సరిగ్గా ఫిల్టర్ కాకపోవటం వల్ల, డ్రైన్లలో చెత్త పేరుకుపోవడం వల్ల దోమ లు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి వార్డులోను మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పట్టణానికి చెందిన పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

8వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

నర్సాపురం,మేజర్న్యూస్ : పట్టణంలోని ఎనిమిదవ వార్డులో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు తెల్ల వారు జామున ఐదు గంటల 45 నిమిషాలకే పంపెనీ ప్రారంభిం చారు. వర్షం విపరీతంగా కురుస్తు న్నప్పటికీ గొడుగులు వేసుకుని పంపిణీ చేశారు.శనివారంజరిగినఈకార్యక్రమంలోపట్టణ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు,పెమ్మాడి వెంకట శ్రీదేవి,గుని శెట్టి రామకృష్ణ,8వ వార్డు అధ్యక్షులు పోతాబత్తుల శ్రీనివాస్,మల్లాడి శ్రీనివాస్, కొప్పాడ నరేష్,సుంకర లెనిన్ బాబు, జనసేననాయకులు కొప్పాడి అనంత,మల్లాడి బాలు,పాల్గొన్నారు.

2,65,922 మందికి రూ.113.67 కోట్లు పింఛన్ల పంపిణీ

– ఎమ్మెల్యే బడేటి(చంటి),నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్న్యూస్ : జిల్లాలో 2,65,922మందిపెన్షన్ దారులకు 113. 67 కోట్లు నగదును పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు.శనివారం ఉదయం ఏలూరు 50వ డివిజన్ యంఅర్‌సి కాలనీలో ఇంటింటికి పింఛన్లు నగదు పంపిణీ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణయ్య (చంటి),నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ సొమ్మును పింఛన్ దారులకు అందజేశారు సందర్భంగా జిల్లా కలెక్టర్ కె .వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పదకం ద్వారా 2,65,922 మందికి 113.67 కోట్ల రూపాయలు నగదు అందజేస్తున్నట్లు తెలిపారు .సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో సెప్టెంబర్ మాసపు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఆగస్టు 31వ తేదీనే ప్రభుత్వం పెన్షన్ దారులకు అందించడం జరుగుతుందన్నారు. ఏ కారణం చేతనైనా ఈ రోజు తీసుకొనివారికి సోమవారం అందిస్తారన్నారు. జిల్లాలో 5,187 సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందిని నియమిం చడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏపిడి డాక్టర్ విజయ రాజు,మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్,తహసీల్దార్ శేషగిరి,యం హెచ్‌వో మాలతి,స్థానికప్రజా ప్రతినిధులు రెడ్డి అప్పలనాయుడు,చోడ్‌వెంకటరత్నం,నెరుసు గంగరాజు,మహాలక్ష్మి నాయుడు,సచివాలయం సిబ్బందిపాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల ద్వారా 99శాతం పెన్షన్‌లు పంపిణీ

వాలంటీర్లు లేకపోతే పనులు ఆగవని తెలుసుకోవాలి

రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి

ఏలూరు,మేజర్న్యూస్:ప్రజాశ్రేయస్సు కోసం చిత్తశుద్ధి, అంకితభావంతో కృషిచేసే ప్రభుత్వం ఉంటే ప్రభుత్వ అధికారులు కూడా బ్రహ్మాండంగా పనిచేస్తా రనడానికి శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమమే నిదర్శనమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలతో సైతం సచివాలయ సిబ్బంది శనివారం మధ్యాహ్నం నాటికి 84 శాతానికి పైగా పెన్షన్ల పంపిణీ చేశారన్నారు. గత ప్రభుత్వం 2. 50 లక్షల మంది వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదలకు పెన్షన్ల వారం నుండి పదిరోజుల పాటు అందించేవారని, ప్రస్తుతం 1లక్షా 38 వేలమందిసచివాలయ ఉద్యోగులతో ఒకేరోజులో 99 శాతం వరకు పెన్షన్ల పంపిణీ పూర్తి చేస్తున్నారన్నారు.వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్ల పంపిణీసాధ్యంకాదుఅనేస్థితికి తీసుకువచ్చారని, ఎన్నికల ముందురెండు నెలలపాటు పేదలకు సక్రమంగా పెన్షన్ అందించ కుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎంతో ఇబ్బందులు పెట్టారన్నారు. అటు వంటి పరిస్థితిని మార్చాలని దూరదృష్టి కలిగిన నాయకుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ నెలా ఒకటవ తేదీనే పేదలందరికీ పెన్షన్లు అందించాలన్న ఆదేశాలతో సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.సెప్టెంబర్,1వ తేదీ ఆదివారం కావడంతో ఆగష్టు,31వ తేదీనే పెన్షన్లు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో సచి వాలయ సిబ్బంది శనివారం ఉదయం 6 గంటల నుండే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో జిల్లా యంత్రాంగం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో మధ్యాహ్నం ఒంటి గంటకే 84 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తిఅయిందని, సాయంత్రానికి 99 శాతం పెన్షన్ల పంపిణీ చేస్తామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంత్రికి వివరించ డంతో మంత్రి జిల్లా యంత్రాంగాన్ని, సచివాలయ సిబ్బందిని అభినందించారు.

తమ్మిలేరు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా ఎస్పీ పర్యటన

అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలుపడుతున్న నేపథ్యంలో కాలువలు తమ్మిలేరులో ప్రవహిస్తున్న నీటి ప్రవాహ కలిగేఅనర్థాలనివారణ కొరకు అధికారులతో కలిసి తమ్మిలేరు పరివాహ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ కె. శివ ప్రతాప్ కిషోర్ పర్యటించారు. అమీనాపేట లో బ్రిడ్జి పడమర లాకులు, తూర్పు లాకులు, వైయస్సార్ కాలనీ ప్రాంతాలను రక్షణ ఏర్పాట్లు గురించి పర్యటించారు. ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పరిశీలన చేసి ఏటుగట్టు పటిష్టతను గురించి, వాటివలనఏదైనా ప్రమాదం జరుగు తుందా దాన్ని నివారణ కొరకుఏ చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్,ఏలూరు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై మదీనా భాష, అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించుట కొరకు, వాగుల దగ్గర నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో సిబ్బందిని నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

భారీవర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్

టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం చేసిన కలెక్టర్

జిల్లా,డివిజన్,మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు

ఏలూరు,మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలనూ తీసుకోవాలని కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్‌డిఓలు, తాహశిల్దార్లతో తన ఛాంబర్ నుంచి శనివారం ఉదయం కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబధిత అధికారులు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయితీరాజ్, నీటి పారుదల, వైద్యారోగ్యశాఖ, విద్యుత్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య,ఉద్యాన,గృహనిర్మాణ శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాజ్‌వేలు, కల్వర్టులవద్ద కాపలా ఉంచాలని, నీరు పారే సమయంలో వాటిపై నుంచి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేసేముందు రెవెన్యూ అధికారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని డిపిఓకు సూచించారు. ఆసుపత్రుల్లో మందులు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ మూడు రోజులూ గ్రామాల్లోనే ఉండాలని వైద్యారోగ్యశాఖను ఆదేశించారు. విద్యుత్ స్తంబాలు నేలకూలడం, వైర్లు తెగిపడటం కారణంగా ఎక్కడా ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులకు సూచించారు. పంట పొలాల్లో నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. ఆర్డిఓలకు మరిన్ని సూచనలు చేశారు. జిల్లాలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనితోపాటు వరద వచ్చే అవకాశాలు ఉన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా కుకునూరు, వేలేరుపాడు తహశీల్దార్లు అప్రమత్తంగాఉండాలనిఆదేశించారు. ముఖ్యంగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు,టవర్స్,పోల్స్, పొలాలు,బహిరంగప్రదేశాల్లోప్రజలు ఉండలేకుండా అవగాహన కలిగించాలన్నారు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందేలా చూడాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని కొండ వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, కాజ్ వే లపై ప్రజలు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా వృక్షాలు కూలిపోతే, వెంటనే తొలగించేందుకు రహదారులు, భవనాల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 1800 233 1077,,మరియు 94910 41188

ఐటిడిఏ కోటరామచంద్రాపురం 08821-232221

ఆర్డీఓ ఆఫీస్,ఏలూరు – 08812-232044 – 9491041424

ఆర్డీఓ ఆఫీస్, జంగారెడ్డిగూడెం – 8309705048

ఆర్డీఓ ఆఫీస్, నూజివీడు – 08656-232717

విద్యుత్ శాఖ – 9440902926

ఏలూరు నగరపాలక సంస్థ – 08812-222200, 232101

ఎస్క్రో ఎకౌంటు తీయకపోతే బిల్లులు నిలుపుదల

నర్సాపురం,మేజర్న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఎ స్క్రో అకౌంట్ తీయకపోతే విద్యుత్ మీటర్ రీడింగ్ బిల్లులు నిలుపుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ సంగం తెలిపింది. గత 20 ఏళ్లుగా ఈ రంగంలో పనిచేస్తున్న వారికి ఎస్క్రో ఎకౌంటు ఓపెన్ చేయాలని గతంలోనే సీఎండీ కార్యాలయం కాంట్రాక్టర్ల నాదేశించింది.ఈ ఎకౌంటు ఓపెన్ చేయడంద్వారా నేరుగా వారికి వచ్చే భత్యం అకౌంట్లో పడు తుంది. అలా చేయటం వల్ల కాంట్రాక్టర్లు వీరు సొమ్ము మినహాయిం చుకునేందుకు అవకాశం ఉండదు. అందుకోసమే వీరు కాలయా పన చేస్తున్నారని, వెంటనే అకౌంట్లు ఓపెన్ చేసి న్యాయం చేయా లని వారు కోరుతున్నారు. దీనిలో భాగంగా శనివారం నరసాప ురంలోని ఎలక్ట్రికల్ ఏడిఈఓం కార్‌తో పాటు, కాంట్రాక్ట ర్లకు కూడా వినతి పత్రం అందజేశారు. ఆగస్టు నెల నుండిఎ స్క్రో ఎకౌంటు ఓపెన్ చేయకపోతే బిల్లులు నిలుపుదల చేస్తామని, వెంటనే చర్యలు తీసుకోవాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో కే.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ప్రవీణ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి

– ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, మేజర్న్యూస్ : భారీ వర్షాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూశాఖ వారు అన్ని మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీ తెలిపారు. అత్యవసర సందర్భాలల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలని, నిత్యావసర వస్తువులు త్రాగు నీరు అందుబాటులో ఉంచారన్నారు. అవసరమైన చోట్ల, ముంపు ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం బెడ్ షీట్లు అందచేయాలన్నారు. అదేవిదంగా వైరల్ ఫీవర్స్, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వైద్యులను, శానిటరీ డిపార్ట్మెంట్‌ను అందుబాటులో ఉంచాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఎంపీ అప్రమత్తం చేశారు. అత్యవసర సమయంలో ఈ క్రింది నంబర్స్ సంప్రదించాలని సూచించారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయ ఫోన్ నెంబర్: 91 98855 19299 భారీ వర్షాల సైతం లెక్కచేయక సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందిని యంపి పుట్టా మహేష్ అభినందించారు.

మట్టి వినాయక విగ్రహాలనే వాడదాం

జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం, మేజర్న్యూస్: భారతీయ సంస్కృతిలో పండుగలు ప్రధాన భాగ మని, వాటిలో అతి ప్రధాన మైన పండుగ వినాయక చవితి అని, అది దేవుడైన వినాయకుడిని ముందుగా పూజ చేసుకుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను వాడలనే ప్రచార భేరి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రారంభించి బ్రోచర్ ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను వాడటం మంచిదని, ప్లాస్టిక్ ప్యారిస్ విగ్రహాల ద్వారా నిమజ్జనం చేసినప్పుడు కాలువల్లో చెరువుల్లో కాలుష్యంతో దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ప్రచార భేరి కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, కాంతేటీ వెంకటరాజు, గోపిశెట్టి మురళీ, జడ్డు ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారిస్తూ మట్టి వినాయక విగ్రహాలను వాడాలని ఈ ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.

చెరువుల్లా రహదారులు -ముంపున కాలనీలు స్తంభించిన జనజీవనం

ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రధాన రహదారులు చెరువుల్లా మారగా లోతట్టు కాలనీలు ముంపున ఉన్నాయి. ముదినేపల్లి అంబేద్కర్ నగర్ కాలని , పెయ్యేరు వైయస్సార్ కాలని , దేవరం , కాకరవాడ , శ్రీహరిపురం కాలని పలు లోతట్టు ఇండ్లు కాలనీలు వర్షపు నీటితో ముంచేత్తుతోంది. ముదినేపల్లి-గుడివాడ ప్రధాన రహదారి , గురజ రోడ్ , వడాలి-చిగురుకోట రోడ్డు , వైవాక ప్రధాన రహదారులు తటాకాల్ల మారాయి. వర్షంతో జనజీవనం స్తంభించింది. పోలీస్ స్టేషన్ వద్ద ఆర్ అండ్ బి రహదారిపై వర్షపు నీటితో వాహనాలు పల్టీలు కొడుతున్నాయి. లోతట్టు కాలనీలు రహదారులపై ఉన్న వర్షపు నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు,మేజర్‌న్యూస్: భారీవర్షాలు నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఏలూరు జిల్లాలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా కుకునూరు, వేలేరుపాడు తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్.ముఖ్యంగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు,టవర్స్,పోల్స్, పొలాలు,బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని కలెక్టర్ కోరారు.

అన్ని ఆర్డీవో కార్యాలయాల్లో,తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటుచేయాలని ఆదేశించిన కలెక్టర్.ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 233 1077, 94910 41188 ,ప్రజలు వారి ప్రాంతాల్లో భారీ వర్షాలు ప్రభావం ఎక్కువగా ఉంటే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు.

శరవేగంగా పెన్షన్ల పంపిణీ

జెసి రాహుల్ కుమార్ రెడ్డి

వీరవాసరం, మేజర్ న్యూస్ :జిల్లావ్యాప్తంగా శరవేగంగా పెన్షన్ల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వీరవాసరం మండలం వీరవాసరం సచివాలయం 1&2 పరిధిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గుండా నాగరత్నం, పైడికొండల సత్యవతి, పైడికొండల వీరవేణి లకు రూ.4 వేలు చొప్పున, గుణ్ణం శ్రీ వెంకటేశ్వర్లు దివ్యాంగుడకు రూ.6 వేలు పెన్షన్ ను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. జిల్లాలో ఎక్కడెక్కడ పెన్షన్ల పంపిణీ నిదానంగా జరుగుతోందో అలాంటి చోట్ల పెన్షన్ల పంపిణీ వేగవంతంగా చేపట్టేలా సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఏ అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం పెన్షన్ల పంపిణీ పూర్తిస్థాయిలో చేపట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ నూరు శాతం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడ పెండెన్సీ ఉందో అక్కడ దృష్టి సారించాలని, వేగంగా పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరవాసరం

సచివాలయం-2 పరిధిలోని పైడికొండల సత్యవతి, పైడికొండల వీరవేణ అభయ హస్తం పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, పైడికొండల విజయలక్ష్మి క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలు మెడికల్ పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరవాసరం ఎంపీడీవో టీ.విజయ సారథి, పింఛన్లు పంపిణీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులను రాజ్యాంగం పరిధిలోకి చేర్చి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న

భీమవరం, మేజర్ న్యూస్: 2008 బాలకృష్ణ సంచార జాతుల జాతీయ చైర్మన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, మాజీ చైర్మన్‌పెంద్రవీరన్నడిమాండ్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సాంస్కృతిక వికాస్ కేంద్రంలో భారతదేశ విముక్తి సంచార జాతుల 72వ స్వతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా ఏర్పాటు చేశారు.భారీ వర్షాలు ఉన్న కారణంగా ఆసభ కార్యక్రమాన్ని వాయిదా వేసి రాష్ట్ర ప్రముఖ నాయకులతో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్, సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న. మాట్లాడుతూ 1871నుండి1952 వరకుసంచారజాతులను నేరస్తులుగా ముద్రించి అణ గదొక్కేశారని, ఆగష్టు 31,1952 సంవత్సరంలో సంచార జాతులను విముక్తి జాతులుగా ప్రకటించటం జరిగిందిని, ఆ రోజు నుండి వీరిని మనుషులుగా గుర్తించబడి. స్వాతంత్ర్యం పొందారని అన్నారు. అందుకే ఆగస్ట్ 31వ తేదీని విముక్త సంచారజాతుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకగా పరిగణించటం జరిగిందని తెలిపారు. సంచార జాతులను రాజ్యాంగ పరిధిలో చేర్చాలని జస్టిస్ లోకూరు కమిషన్, జస్టిస్ వెంకట సలయ్య కమిషన్ నివేదికల ద్వారా సంచారజాతి ని రాజ్యాంగ పరిధిలోకి చేర్చాలని కోరనప్పటికీ కేంద్రం

పట్టించుకోలేదని, 2008 బాలకృష్ణ రేణుకే సంచార జాతుల జాతీయ చైర్మన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు, సంచార జాతులకు రాష్ట్రంలో కొన్నిచోట్ల కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం , గౌరవ సలహాదారు గంటా వెంకన్న బాబు, రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ సాల అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి శేఖర్, పశ్చిమగోదావరి జిల్లా ఆ సంఘం అధ్యక్షులు చుండూరు ముసాలియ్య, జిల్లా నాయకులు చుండూరు రాజు, రాంబాబు, దుర్గాప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పింఛన్లు పంపిణీ

కైకలూరు,మేజర్‌న్యూస్: సెప్టెం బర్ 1వ తేదీన ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందే పింఛన్ పంపిణీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పేదలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ముందే పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కైకలూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, టిడిపి పార్టీ నాయకులు, 126 తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ వీరబత్తిన సుధా, కూటమి నాయకులు కలిసి.. దివ్యాంగులు వృత్తంతోలు వృద్ధాప్యంతో మంచం దిగలేని పరిస్థితిలో గుడిసెల్లో ఉన్న వారికి ఇంటింటికి వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు పెనుమత్స త్రినాథ్ రాజ్, జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్, తోటలక్ష్మి,బిజెపి నాయకులు కీర్తి వెంకటరాం ప్రసాద్, పడమట వాసు, తాసిల్దార్ ఉదయ భాస్కర్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ మండలంలో మొదటిరోజు 93 శాతం పింఛన్లు పంపిణీ

పెనుగొండ,మేజర్ న్యూస్:పెనుగొండ మండలం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మొత్తం 8814 కలవు.శనివారం సాయంత్ర 5 గంటల వరకు 8200 మంది పింఛన్ దారులకు రూ. 3 కోట్ల 39 లక్షల,39వేల పింఛన్ల సొమ్మును బట్వాడా చేయబడిందని మండల అభివృద్ధి అధికారి సుండం శ్రీని వాసు దొర తెలిపారు.మిగిలిన 614 మంది పించన్‌దారులకు బట్వాడాచే యవలసివున్నదనీ ,రేపు ఆదివారం ప్రభుత్వ సెలవు కావున సోమవారం సాయంత్రానికి మిగిలిన 614 మంది పించనుదా రులకు గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా బట్వాడా చేయబడునని తెలిపారు. మొదటిరోజు 93శాతం పింఛన్లు బట్వాడా చేసిన ఉద్యోగస్తులకు అభినందనలు తెలిపారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

పెనుగొండ,మేజర్‌న్యూస్: బంగాళా ఖాతములో ఏర్పడిన అల్పపీడన కారణముగా మోస్తరు నుండి అతి భారీ వర్షములు కురియు అవకాశము ఉన్నందున పెనుగొండ మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు లోతట్టు ప్రాంతముల నుండి మెరక ప్రాంతములకు మరియు లంక గ్రామ ప్రజలుకు మరియు పశువులకు ప్రాణ నష్టము జరుగకుండా తాత్కాలికముగా దగ్గరలో గల సురక్షిత ప్రాంతములకు చేరవలసినదిగా పెనుగొండ మండలం తాసిల్దార్ జి.అనిత కుమారి తెలిపారు.వర్షపు నీరు ప్రవేశించుటచే మట్టి ఇళ్ళు నానిపోయి కూలిపోవు అవకాశము కలదు, భారీ వృక్షములు కూలిపోవు అవకాశము ఉన్నందున వాటి క్రింద నివాసము ఉండకుండా జాగ్రత్తలు తీసుకొనుట మరియు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడుటచే లేక విద్యుత్ స్తంభములు పడిపోవుటచే ప్రాణనష్టము,ఆస్తి నష్టములు మరియు అగ్ని ప్రమాదములు సంభవించుటకు అవకాశము కలదు. కావున సంబంధిత విద్యుత్ శాఖ ఉద్యోగులు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు.గ్రామ రెవిన్యూ అధికారులు ఎవ్వరూ ఏ విధమైన సెలవులను పెట్టరాదని, సంబంధిత గ్రామములో 24 గంటలు అందుబాటులో ఉండి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుకోనుచూ, సదరు సమాచారమును తహశీల్దార్ వారికి తెలుపుచూ, వారిచే జారీ చేయబడిన సూచనలను అమలుజరుప వలసినదిగా ఆదేశించారు.

సింగరాయపాలెంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- మొండలీజ్ కంపెనీ సారధ్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్రో సంస్థ జడ్పిటిసి సూరిబాబు దాతృత్వానికి ప్రశంసలు

టి.నరసాపురం,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ కు కావలసిన బిల్డింగ్ ఇతర ఏర్పాట్లు చేసిన జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి సూర్యనారాయణ రాజు (సూరిబాబు) దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు.అలాగే మొండలెజ్ కంపెనీ ఈ గ్రామాన్ని ఎంచుకోవడం సింగరాయపాలెం గ్రామ ప్రజలు ఎప్పటికీ మరువలేరని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సింగరాయపాలెం గ్రామంలో మొండలీజ్ ఆర్థిక సహకారంతో ఆర్వో ప్లాంట్ మెషినరీ ఏర్పాటు చేసారు. అలాగే జడ్పీటీసీ సూరిబాబు ప్లాంట్ కు కావాల్సిన బిల్డింగ్, ఇతర ఏర్పాట్లు చేశారు.వీరి ఇద్దరి సహకారంతో గ్రామస్తులకి త్రాగునీటి అవసరాల కోసంమినరల్ వాటర్ ప్లాంట్‌ను మోడలీజ్ కంపెనీ మేనేజర్ రాజేష్ రామచంద్రన్,అసిస్టెంట్ మేనేజర్ రవీంద్ర రావుతో కలిపి జడ్పీటీసీ సూరిబాబు , గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మోడలీజ్ - మేనేజర్.రాజేష్ రామచంద్రన్,రవీంద్ర రావు మాట్లాడు తూ రైతులందరూ కలిసికట్టుగా గ్రామం కోసం ముందుకు వచ్చి గ్రామానికి అవసరమైన సౌకర్యాలు కల్పించుకోవడం ఆనందంగా ఉందని,తమ సంస్థ తరపున గ్రామ అభివృద్ధికి సహకారాలు అందించేందుకు మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో మొండలీజ్ కంపెనీ నుండి సిహెచ్ బాబు, ఎగ్జిక్యూటివ్ దేముడు, ఆఫ్రో సంస్థ డి.యం సురేష్, పి.సి నాగరాజు,గ్రామ కోకో రైతులు, గ్రామస్తులు, కమ్యూనిటీ లీడర్‌లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్వీసులో ఉన్నప్పుడు పని చేస్తే తగిన గుర్తింపు

జిల్లా వైద్యశాఖ అధికారి ఉమామహేశ్వరరావు

భీమవరం,మేజర్‌న్యూస్ :సర్వీసులో ఉన్నప్పుడు పని చేస్తేనే మంచి గుర్తింపు వస్తుందని జిల్లా వైద్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాతీయ కుష్టి నిర్మూలన కార్యక్రమంలో వివిధ హోదాలలో 40,సంవత్సరములుగా పనిచేసిన పారా మెడికల్ అధికారి గంటా ప్రతాప్ కుమార్,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్‌గా 38, సంవత్సరాలు పని చేసిన కె.వి శ్రీనివాసరావులా పదవీ విరమణ కార్యక్రమనకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంటా ప్రతాప్ కుమార్, కెవి శ్రీనివాసరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ పదవీకాలంలో చేసిన సేవలు చిరకాలంగా గుర్తు ఉంటాయని అన్నారు. ప్రజల కోసం ఆహోర్నిసులు పనిచేసి గౌరవ ప్రధంగా పదవీ విరమణ పొందడం అదృష్టంమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ

పొందుతున్న గంట ప్రతాప్ కుమార్, కె.వి శ్రీనివాసరావుల దంపతులను, జిల్లా సహాయ వైద్య శాఖ అధికారి భాను నాయక్, సిబ్బంది పుష్పగుచ్చాలు మెమెంటోలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహాయ వైద్యశాఖఅధికారి భాను నాయక్ డాక్టర్‌ధనలక్ష్మి, గణాంక అధికారి ప్రసాద్,ఆఫీస్ సూపర్డెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్జీవో సంఘం పి. శ్రీనివాస్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు, జిల్లా వైద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తీర్ణం పెంచేందుకు యువత ముందుకు రావాలి

ఎంఎల్‌ఎల్ బాలరాజు పిలుపు

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:నేటి యువతకు వ్యవసాయం పైన అవగాహన కల్పించి ప్రోత్సహిస్తే వ్యవసాయ విస్తేరణం పెంచటంతో పాటు కొత్త ఆలోచనలతో పనిచేయటం వలన అధిక లాభాలు వస్తాయనిపోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శనివారం బర్రింకలపాడు లోని ఆయన ఇంటి వద్ద పొలం పిలుస్తోంది పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రతి మంగళ, బుధ వారల్లోఅవగహన కార్యక్రమాన్ని నిర్వహించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. రోజుకి రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి

నాయకులు పాల్గొని రైతులను భాగస్వామ్యం చేయాలన్నారు. యువతను ఎక్కువగా భాగస్వామ్యం చేస్తే మరింత విస్తీర్ణాన్ని పెంచవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి పిజి బుజ్జిబాబు, జనసేన నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు,చిర్రి కృష్ణ, పండు భాస్కర్, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీలో విద్యార్థుల సౌకర్యాల విషయంలో సమూల మార్పులు

ముఖ్యమంతి చాలా సీరియస్‌గా ఉన్నారు

సక్రమంగా పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించాలి

- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు, మేజర్‌న్యూస్ : నూజివీడు త్రిబుల్ ఐటీలో విద్యార్థుల సౌకర్యాల విషయంలో సమూలమైన రావాలని విద్యార్థులు చదువుకునేందుకు చక్కని వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌ను శనివారం మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. కిచెన్, మెస్‌లను పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీ విధానాన్ని, కిచెన్, మెస్‌లలో పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలి ంచారు. త్రాగునీటిని స్వయంగా తాగారు, విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన నూజివీడు త్రిబుల్ ఐటీలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు చాలా సీరియస్‌గా ఉన్నారని, నూజివీడు త్రిబుల్ ఐటీ లో విద్యార్థులకు చదువుకునేందుకు చక్కని వాతావరణం కల్పించాలని ఆదేశించారన్నారు.త్రిబుల్ ఐటీలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జాయింట్ కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, తదితరులు తనిఖీ నిర్వహించారన్నారు. నాణ్యత లేని ఆహారం, పారిశుధ్యం లేకపోవడం కారణంగానే విద్యార్థులు వ్యాధుల బారిన పడ్డారన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రేయింబర్సుమెంట్, స్కాలర్షిప్‌లు, మెస్ చార్జీలు ఒక్క రూపాయి కూడా చెల్లించక పోవడంతో ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని, ఈరోజు తాను విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నానని, ఇంత తనిఖీలు జరిగి, హెచ్చరికలు చేసిన తరవాత ఆహార నాణ్యతలో కొంత మాత్రమే మెరుగుదల కనపడింద న్నారు. ఇటువంటి పరిస్థితి తప్పనిసరిగా మారవలసిందేనని, నిబంధనల మేరకు సేవలందించని కాంట్రాక్టర్లను తొలగించి,కొత్త కాంట్రాక్టర్లను నియమించాలని మంత్రి త్రిబుల్ ఐటీ అధికారులను ఆదేశించారు. కిచెన్ లో పాత్రలను శుభ్రంచేయడం, కిచెన్, మెస్ లలో పరిశుభ్రతకు ఆధునిక టెక్నాలజీ యంత్ర పరికరాలను ఉపయోగించాలన్నారు.త్రిబుల్ ఐటీ లో కిచెన్, మెస్, డైనింగ్ లలో పరిశుభ్రత, ఆహార పదార్థాలు నాణ్యత పరిశీలన, ఆహార నాణ్యతను పర్యవేక్షించేందుకుగాను ప్రతీ మెస్ కి ఒక ఫుడ్ టెక్నాలజీ లో అర్హత కలిగిన వారిని అవుట్ సోర్సింగ్ లో నియమించాలన్నారు. త్రిబుల్ ఐటీ లో ఫ్యాకల్టీలు, ఇతర అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామక సమ యంలో వారికి ఎటువంటి నేర చరిత్ర లేని వారిని నియమించాలని, ఈ విషయంలో పోలీసులు సహకారం తీసుకోవాలన్నారు. ఫుడ్ కమిటీ సభ్యులు కూడా వారానికి ఒకసారి కిచెన్, మెస్ లను పరిశీలించి ఆహార పదార్థాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతలను పరిశీలించాలన్నారు. త్రిబుల్ ఐటీలో విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా చక్కని సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, చదువుకోడానికి చక్కని వాతావరణం కల్పించడంలో స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి చెప్పారు.త్రిబుల్ ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్, పరిపాలనాధికారి, సిబ్బంది , ప్రభృతులు పాల్గొన్నారు.

తూర్పు కాపుల కళ్యాణ మండపం అభివృద్ధికి సహకారం

మంత్రి రామానాయుడు

పాలకొల్లు,మేజర్‌న్యూస్: స్థానిక బ్రాడీపేటలో తూర్పుకాపుల కళ్యాణమండప అభివృద్ధికి సంబంధించి అవసరమైన పూర్తి సహకారం అందిస్తానని డాక్టర్ నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. ఆయన కళ్యాణ మండపాన్ని శనివారం సందర్శించారు, అక్కడి కమిటీ యువకులు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సాను కూలంగా స్పందించారు.మున్సిపల్ మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి తక్షణం ఏర్పాటు చేయాలంటూ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొట్నూరి శ్రీనివాసరావు, ధనాన సూర్య ప్రకాష్, జక్కంపూడి కుమార్, గంధం వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు,

కళాశాల ప్రధాన ఆచార్యుల సేవలు అభినందనీయం

భీమడోలు,మేజర్ న్యూస్: భీమడోలు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలతో పాటు,విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసిన కళాశాల ప్రధానాచార్యులు వంగా నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు బొమ్ము రవికుమార్ అన్నారు.ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో భీమడోలు కేంద్రంగా శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో తెలుగు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వంగా నాగేశ్వరరావు 24 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగాను, ఆ తర్వాత ఏడు సంవత్సరాల కాలం జూనియర్ కళాశాల ప్రధానాచార్యులుగా పనిచేశారు. ఆగస్టు 31వ తేదీన ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యుల ఆధ్వర్యంలో కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేస్తున్న నాగేశ్వరరావు ఆయన సతీమణులను శనివారం సత్కారించారు. అభినందన సభతో పాటు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యార్థులను తీర్చిదిద్దంలో నాగేశ్వరరావు చేసిన కృషిని కొరియాడారు.

సెయింట్ థెరిస్సా కళాశాల అధ్యాపకులు డాక్టర్ కళ్యాణి డాక్టర్ రజని పదవి విరమణ వేడుకలు

ఏలూరు, మేజర్‌న్యూస్: సిహెచ్ఎస్‌డి సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల అధ్యాపకులు ఇద్దరు పదవి విరమణ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. అధ్యాపకుల అసాధారణ సహకారానికి కళాశాల ఆధ్వర్యంలో సత్కరించి, జరుపుకోవడంతో ఆనందం ఉత్సాహం వెల్లివిరిసింది.సాంఘిక శాస్త్రాల విభాగంలో చరిత్ర రీడర్ డాక్టర్ ఎం.ఎస్తర్ కళ్యాణి, డాక్టర్ డి.డి.రజని ఆంగ్ల విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ వేడుకలకు కేంద్ర బిందువుగా నిలిచారు. ఇద్దరు విద్యావేత్తలు ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. వేడుకలో డాక్టర్ సీనియర్ ఎర్నెస్టీన్ ఫెర్నాండెజ్, హృదయ పూర్వక సంజ్ఞలో, యువతరం మనస్సులను రూపొందించడంలో వారి అచంచలమైన నిబద్ధత అంకితభావానికి విశిష్ట విద్యావేత్తలకు ఆమె అభినందనలు తెలిపారు.డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రజని వారి పదవీ కాలంలో చేసిన గణనీయమైన ప్రభావాన్ని అంగీకరిస్తూ మొత్తం కళాశాల పంచుకున్న భావాలను ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్ మెర్సీ డా. కళ్యాణి, డాక్టర్ రజనీ సేవల గురించి వివరించారు. పదవీ విరమణ చేస్తున్నవారి కుటుంబసభ్యులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు, ఆహ్వానితులు పదవీ విరమణ పొందిన వారిని సత్కరించారు. ప్రేమకు గుర్తుగా శాలువాలు, పండ్లు, స్వీట్లు బహుమతులు అందజేశారు.